October 2016 అక్టోబర్ 2016

*Rights without duties make anarchy Duties without rights make slavery* - Francis Bacon

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Eternal Vigilance is the price of liberty* - Jawaharlal Nehru

## గుంటూరు క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం



గుంటూరు పట్టణంలో సెప్టెంబరు 10వ తేదీన గుంటూరు క్రెడిట్ సొసైటి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.యస్.ఆర్.శర్మ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ముందుగా మంచి లాభాలబాటలో నడుస్తున్న సొసైటిని అభినందిస్తూ ఇదంతా మెంబర్ల సహకారంవల్లనే సాధ్యమైందని తెలిపారు.

కా॥యం.వి.మురళిగారి దూరదృష్టి మరియు ప్రయత్నాల వల్లనే మనకు స్టాఫ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ పదవి వచ్చిందని చెపుతూ వారి పట్ల కృతజ్ఞతా భావం వ్యక్తపరిచారు. ఫెడరేషన్‌కు మన యూనియన్‌కు అవినాభావ సంబంధం ఉందని, 1983 నుంచి 2004 వరకు ఫెడరేషన్ కార్యకలాపాలు మన సర్కిల్ నుంచే జరిగేవని తెలియచేస్తూ 14 సర్కిల్స్‌లో మన హైదరాబాదు సర్కిల్ యూనియన్‌కు ఫెడరేషన్‌కు ఎక్కువ సేవ చేసిన ఘనత ఉందని అందుమూలంగా కూడా ఫెడరేషన్ ప్రెసిడెంట్ పదవి మనకు వచ్చిందని అన్నారు.

అసోసియేట్ బ్యాంకులు స్టేట్‌బ్యాంక్‌లో విలీనాల తరువాత ఎస్‌బిఐ ఒక పెద్ద బ్యాంకుగా రూపొంది ప్రపంచదేశాలలో అగ్రగామిగా ఉన్న పెద్ద బ్యాంకుల జాబితాలో ఒకటిగా అయ్యే అవకాశం వుందని, ఈ పరిణామంలో మన బ్యాంకు కూడ ప్రపంచ బ్యాంకులతో పోటీపడుతూ బిజినెస్‌ను పెంచుకొనే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

అసోసియేట్ బ్యాంకుల విలీనాన్ని మనం వ్యతిరేకించడం లేదని పూర్వము స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్‌లు విలీనమయినపుడు మనం ఆ బ్యాంకు సిబ్బందిని స్వాగతించామని వివరించారు. ఎస్‌బిఐలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర విలీనానికి ఆ బ్యాంకు సిబ్బంది సంపూర్ణ మద్దతు పలికారు. ఆ బ్యాంక్‌లోని స్టాఫ్ యూనియన్ మన ఫెడరేషన్ అఫ్లియేట్‌గా ఉన్నందున ఆ యూనియన్ సభ్యులందరు విలీనం తరువాత ఆ సర్కిల్ యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ విలీనం కూడా ఎటువంటి ఆటంకాలు లేకుండా జరిగింది. ఆ బ్యాంకుల సిబ్బందికి మన బ్యాంకులోని సిబ్బందికి వచ్చే బెనిఫిట్స్ అన్నీ చేకూరాయి. ఆ బ్యాంకుల ఉద్యోగులు విలీనాన్ని సమర్థిస్తున్నందున మరియు దానివలన లబ్ది పొందుతున్నందువలన ఒక ట్రేడ్ యూనియన్‌గా మనము దానిని వ్యతిరేకించలేదు.

ఇప్పుడు జరగబోయే విలీనాలకు ఆ బ్యాంకుల అధికభాగం సిబ్బంది సుముఖంగా ఉన్నారు. వారికి కూడ గతంలో జరిగినట్లే మన బెనిఫిట్స్ అన్నీ వర్తిస్తాయి. అవి అందుకోవడానికి వారు సిద్ధంగా ఉన్నారు. కానీ ఆ బ్యాంక్ యూనియన్లు మాత్రము మెర్జర్లను తమ స్వప్రయోజనాల కోసం వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. గతంలో జరిగిన విలీనాల తరువాత చాలాకాలం అపరిష్కృతంగా ఉన్న ఆ బ్యాంకుల సిబ్బంది ట్రాన్స్‌ఫర్ రిక్వెస్టుల మీద మన ఫెడరేషన్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి వారు కోరుకున్న ప్రదేశాలకు బదిలీలను ఇప్పించడం జరిగింది. అలాగే ఇప్పుడు జరగబోయే విలీనాల తరువాత కూడా ఆ బ్యాంకుల సిబ్బందికి వారు కోరుకునే ప్రదేశాలకు వెళ్ళడానికి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలుపుతూ ఫెడరేషన్ చొరవ తీసుకుని అటువంటి బదిలీలను చేపట్టడం జరుగుతుందని ఆ విధంగా వారు బెనిఫిట్ పొందుతారని వివరించారు.

తరువాత మన యూనియన్ సిద్ధాంతాల గురించి వివరిస్తూ మనది నాన్ పొలిటికల్ ట్రేడ్ యూనియన్ అని, మన మీద ఏ పొలిటికల్ పార్టీ ప్రభావం ఉండదని తెలియచేశారు. మన యూనియన్ కార్యవర్గ సభ్యులు బాధ్యతతో వ్యవహరిస్తారని, సభ్యుల




ఎలాగో ఒకలా బ్రతకడం కాదు కావలసింది- ఎలా బ్రతుకుతున్నాం అన్నది కూడా ముఖ్యం.



సమస్యలను త్వరితంగా పరిష్కరించడానికి తగిన చర్యలు చేపడతారని అన్నారు. ఈ అంశాలను మన సభ్యులు విలీనం తరువాత మన బ్యాంకులోనికి వచ్చే సిబ్బందికి వివరించి వారిని మన యూనియన్ సభ్యులుగా చేయటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ సభ్యత్వ నమోదును ఒక యజ్ఞంలా చేపట్టాలని పిలుపునిచ్చారు.

ప్రస్తుత విలీనాల తరువాత ఆ సిబ్బందిని సెకండ్ గ్రేడ్ ఉద్యోగులుగా పరిగణిస్తారనే దుష్ప్రచారం జరుగుతోందని మనది అటువంటి సంస్కృతి కాదని మన మెంబర్స్ కాని వారికి కూడా సహాయ సహకారాలు అందించే ఉన్నత మనస్కులం మనం అని, సంకుచితత్వం మనలో ఏ కోశానా లేదని తెలిపారు. ఈ సందర్భంగా కా॥శర్మ అసోసియేట్ బ్యాంక్ సిబ్బందిని విలీనాల తరువాత హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తామని తెలుపుతూ విలీనం తరువాత మనమంతా ఒక్కటే అని చెపుతూ తన ప్రసంగాన్ని ముగించారు.

మన యూనియన్ అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ 45 లక్షల లాభం సముపార్జించిన గుంటూరు సొసైటి మంచి ఫైనాన్షియల్ డిసిప్లిన్ ఉన్న సొసైటి అని తెలిపారు. సొసైటి అనేది మెంబర్ల కంట్రిబ్యూషన్‌తో, మెంబర్ల కోసం మెంబర్లే నడిపించుకునేదని, ముందు ముందు గుంటూరు సొసైటి మరింతగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేసారు.

ఈ సమావేశంలో గుంటూరు మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కా॥యం.కృష్ణ, డి.జి.యస్, కా॥పి.ప్రసాద్, ఎ.జి.యస్‌లు కా॥ఎన్.శ్రీనివాసచార్యులు, కా॥పి.వెంకటేశ్వరరావులు పాల్గొని ప్రసంగించారు.

వారు తమ ప్రసంగాలలో గతంలో గుంటూరు సొసైటీ విజయవాడ సొసైటీతో అనుబంధంగా ఉండేదని ఇప్పుడు గుంటూరు సొసైటీ ఒక స్వయం ప్రతిపత్తి కలిగిన సొసైటీగా ఆవిర్భవించడం సంతోషకరమన్నారు. ఫెడరేషన్ ప్రెసిడెంట్‌గా ఉన్న మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥శర్మగారి ఆధ్వర్యంలో రానున్న బై పార్టైట్ సెటిల్‌మెంట్ విజయవంతం కాగలదని ఆశాభావం వ్యక్తపరిచారు. 2019లో మన యూనియన్ సర్వసభ్య సమావేశం గుంటూరులో జరపడానికి అవకాశం ఇచ్చిన మన ప్రధాన కార్యదర్శి కా॥శర్మగారికి కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే ఆయనను మన ఫెడరేషన్ అధ్యక్షునిగా 14 సర్కిళ్ళ జనరల్ సెక్రటరీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మనకు గర్వకారణమని తెలిపారు. క్లిష్ట పరిస్థితులలో సైతం మన యూనియన్ కా॥శర్మగారి ఆధ్వర్యంలో సమస్యలను అధిగమించి విజయాలను సొంతం చేసుకుంటుందని దానికి ఉదాహరణగా ఇటీవల చేపట్టిన ఫైవ్ ఇయర్స్ ట్రాన్స్‌ఫర్ పాలసీ అని, ఆయన యాజమాన్యంతో చేసిన సంప్రదింపుల ఫలితంగా 5 ఇయర్స్ ట్రాన్స్‌ఫర్ పాలసీలోని ఇబ్బందులను అధిగమించి అందరికీ సంతృప్తికరంగా ఉండేటట్లు అమలు పరచడం జరిగిందని వివరించారు. అటువంటి సమర్థవంతమైన నాయకుని ఆధ్వర్యంలో మనం సమస్యలను అవలీలగా పరిష్కరించుకోగలమని ఆశాభావం వ్యక్తపరిచారు.

సొసైటి అధ్యక్షులు కా॥సలాం తన అధ్యక్షోపన్యాసంలో గుంటూరు సొసైటి మెంబర్లకు మంచి సేవలు అందిస్తోందని, నిజాయితీతో, నిబద్ధతతో కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరానికి సొసైటి 45 లక్షల లాభం ఆర్జించి 10% డివిడెండ్‌ను మెంబర్లకు అందచేయబడిందని అన్నారు.

తదుపరి ఫెడరేషన్ ప్రెసిడెంట్ హోదాలో తొలిసారి గుంటూరుకు విచ్చేసిన సందర్భంగా కా॥శర్మ గారిని మరియు యూనియన్ ప్రెసిడెంట్ కా॥రాధాకృష్ణన్‌ను వందలాదిమంది సభ్యుల కరతాళ ధ్వనులు, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా సన్మానించారు.

సువిశాలమైన శుభం కన్వెన్షన్‌లో జరిగిన ఈ సభ ప్రారంభంలో సభ్యుల ఆనందోత్సాహాల మధ్య, బాణాసంచా సందడిలో మన జనరల్ సెక్రటరీని, ప్రెసిడెంట్‌ను సభా ప్రాంగణంలోకి ఆహ్వానించారు. ఆ తరువాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో అలరించాయి. వర్షం పడుతూ అసౌకర్యంగా ఉన్న పరిస్థితులలో కూడా దూరప్రాంతాలనుంచి సభ్యులు ఈ సమావేశానికి విచ్చేసి యూనియన్‌పట్ల తమకున్న నిబద్ధతను, అభిమానాన్ని చాటి చెప్పి సభను విజయవంతం చేసారు.





## సభలు-సమావేశాలు




### నిజామాబాద్‌లో సభ్యుల సాధారణ సమావేశము

**మ**న బ్యాంక్‌లో అసోసియేట్ బ్యాంకుల విలీన ప్రక్రియ గురించి సభ్యులకు వివరించడానికి నిజామాబాద్‌లో అక్టోబరు 2న యూనియన్ సమావేశము జరిగింది. ఈ సమావేశంలో నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల సభ్యులు పాల్గొన్నారు. మన యూనియన్ ప్రెసిడెంట్ కా॥ యన్. రాధాకృష్ణన్, హైదరాబాదు-1 మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కా॥ యం. రాధేశ్యామ్, డి.జి.యస్ కా॥ ఆర్.శ్రీరామ్, హైదరాబాదు-2 మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కా॥ కె.జగన్నాథరావు డి.జి.యస్ కా॥ యం. జనార్థనచారి, ఎ.జి.యస్. కా॥ సంజయ్ సింగ్ చౌహాన్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు కా॥ సి. సంధ్య కా॥ టి. శ్రీనివాస్ కా॥ యస్. మధు, రీజనల్ సెక్రటరీ కా॥ జి. రాధాకిషన్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు రెండువందల మంది సభ్యులు పాల్గొన్న ఈ సభకు హైదరాబాదు-2 మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కా॥ కె. జగన్నాథరావు అధ్యక్షత వహించారు.

మన యూనియన్ ప్రెసిడెంట్ కా॥యన్. రాధాకృష్ణన్ సభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తూ అసోసియేట్ బ్యాంకు విలీన ప్రక్రియ గురించి వివరించారు. ఆ బ్యాంక్‌లోని ఉద్యోగులకు చాలా అపోహలు ఉన్నాయని తెలుపుతూ వారు అడిగే ప్రశ్నలకు మన సభ్యులు ఎలా జవాబులు చెప్పాలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా పెన్షన్, గ్రాట్యుటీ మరియు అలవెన్స్‌ల గురించి విశదీకరించారు. విలీనం తరువాత మన సభ్యులు కొత్తగా వచ్చే వారిని సాదరంగా ఆహ్వానించి మనలో కలిసిపోయే విధంగా మసలు కోవాలని ఇది ప్రతి సభ్యుడి బాధ్యత అని తెలిపారు. మన యూనియన్ సభ్యులు ఇదివరకెన్నడూ ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొనలేదని వివరిస్తూ ఈ విలీన ప్రస్థానంలో అందరూ సమైక్యతతో మెలిగి యూనియన్ పటిష్ఠతను పెంపొందిస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు.

చివరగా సభ్యులు వెలిబుచ్చిన సందేహాలకు జవాబులివ్వగా ఈ సమావేశం ద్వారా మంచి అవగాహన ఏర్పడిందని సభ్యులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

ఈ సభను విజయవంతంగా నిర్వహించిన మన నిజామాబాద్ సభ్యులను అందరూ ప్రశంసించారు.




### నల్గొండ రీజియన్ జనరల్ మీటింగ్

**యూ**నియన్ బలోపేతమే లక్ష్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాదు సర్కిల్, నల్గొండ రీజియన్ జనరల్ మీటింగ్ తేది:23.10.2016న ఖమ్మం పట్టణంలో నిర్వహించారు. నల్గొండ రీజియన్‌లోని నల్గొండ, ఖమ్మం జిల్లాలోని 54యూనిట్లలోని సభ్యులు ఈ జనరల్ మీటింగుకు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు-2 మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కా॥ కె. జగన్నాథరావు అధ్యక్షత వహించి త్వరలో మన బ్యాంక్‌లో అసోసియేట్ బ్యాంకులు విలీనమవుతాయని ఆ ప్రక్రియలో మన యూనియన్‌లోకి నూతన సభ్యుల సభ్యత్వ నమోదు ఆవశ్యకతను వివరించారు.

హైదరాబాదు-2 మాడ్యూలు డి.జి.యస్ కా॥ యం. జనార్థనాచారి రాబోయే రోజులలో జరగబోయే యస్.బి.ఐలో అసోసియేట్ బ్యాంక్‌ల విలీన ప్రక్రియ తదుపరి ఆ బ్యాంక్‌లలోని సిబ్బంది మన యూనియన్ సభ్యులుగా చేరేటట్లు మన సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని తదనుగుణంగా మన యూనియన్‌ను మరింత బలోపేతంగా చేయడానికి మన సభ్యులు కృషి చేయాలని తెలిపారు.

1969లో ఏర్పడ్డ మన యూనియన్ గత 47 సంవత్సరాలుగా మన ఫెడరేషన్ మరియు ఎన్.సి.బి.ఇ.ల అనుబంధంతో సాధించిన విజయాలను గుర్తు చేస్తూ 1989లో మన బ్యాంకులో కంప్యూటర్‌లను వినియోగించుకునేందుకు యాజమాన్యంతో ఒప్పందం చేసుకొనే ప్రక్రియలో సాధించుకున్న కంప్యూటరైజేషన్ ఇంక్రిమెంట్, 1993 బ్యాంకింగ్ ఇండస్ట్రీ కంప్యూటరైజేషన్‌కు వెళ్తున్న సందర్భంలో మనం సాధించుకున్న స్పెషల్ కాంపెన్సేటరీ అలవెన్స్ మరియు ఇతర బ్యాంకు ఉద్యోగులకు పెన్షన్ ఆప్షన్ సౌకర్యం కల్పిస్తున్న సందర్భంలో మనము సాధించుకున్న స్పెషల్ బ్యాలన్సింగ్ అలవెన్స్‌ల గురించి కా॥ జనార్ధనచారి ప్రస్తావించారు. మన యూనియన్ దేశంలోని ఇతర ట్రేడ్ యూనియన్‌లకు భిన్నంగా, పనిచేస్తున్న ఉద్యోగులే సభ్యులుగా, నాయకులుగా ఉంటూ వారిచే నడపబడటం వల్లనే యూనియన్ సమర్ధవంతంగా ఉందని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలతో అనుబంధం లేకుండా నడుస్తున్న నాన్ పొలిటికల్ యూనియన్ మనది అని వివరించారు.

హెడ్‌క్వార్టర్స్ వైస్ ప్రెసిడెంట్ కా॥ కె.యస్. రవీంద్రనాథ్, హైదరాబాదు-1 మాడ్యూలు డి.జి.యస్. కా॥ ఆర్. శ్రీరామ్ హైదరాబాదు-2 మాడ్యూలు ఎ.జి.యస్. కా॥ సంజయ్ సింగ్ చౌహాన్‌లు మాట్లాడుతూ బ్యాంకుల విలీనం జరిగేటప్పుడు సిబ్బందికి కొంత ఆందోళన సహజమని, ప్రపంచీకరణలో భాగంగా ప్రపంచలోని పెద్ద పెద్ద బ్యాంకుల స్థాయికి మన భారత బ్యాంకులు కూడా చేరుకోవాలనే ఉద్దేశంతో ఈ విలీనాలు జరుగుతున్నాయని తెలిపారు. విలీనాల తరువాత అసోసియేట్ బ్యాంకుల సిబ్బందికి బదిలీల అవకాశాలు మెరుగు పడతాయని గతంలో జరిగిన రెండు అసోసియేట్ బ్యాంకుల విలీనాలే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. విలీన ప్రక్రియలో ఎక్కువ సంఖ్యలో బ్రాంచీలు మూతపడి ఉద్యోగులకోత విధిస్తారు అనే వదంతులను నమ్మవద్దు అని వారు వివరణ ఇచ్చారు.

ఈ సమావేశంలో సభ్యుల సందేహాలను నాయకులు అడిగి తెలుసుకొని వాటిని నివృత్తి చేసారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలు కా॥ టి. శ్రీనివాస్, కా॥ యస్. మధు, కా॥ కె. శాండిల్యలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నల్గొండ రీజియన్ రీజనల్ సెక్రటరీ కా॥ కె.యస్. నందన్ ఈ సమావేశానికి తగిన ఏర్పాట్లు చేసారు.

ఈ కార్యక్రమానికి ఖమ్మం ప్రాంతంలోని అసోసియేట్ బ్యాంకు ఉద్యోగులు విశేషంగా పాల్గొనడం అందరికి ఆనందాన్ని కలిగించింది.




## చోడవరం (అనకాపల్లి రీజియన్) ఫోకల్ పాయింట్ మీటింగ్

సెప్టెంబరు 25, 2016న చోడవరంలో ఫోకల్ పాయింట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో చోడవరం, గోవాడ, దేవరాపల్లి, కె.కోటపాడు, అప్పలరాజుపురం, వడ్డాది, పాడేరు, సీతయ్యపేట, రావికమతం, ముంచంగిపుట్టు, కించుమండ, రుడకోట, అనకాపల్లి, అనకాపల్లి ఎడిబి, గవరపాలెం, సబ్బవరం, కోడూరు, రాంపురం, పూటమడక, మునగపాక, అరకు, అనకాపల్లి సిపిసి శాఖల సభ్యులు పాల్గొన్నారు.

ఈ సమావేశానికి విశాఖపట్నం మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కా॥ వి.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. మాడ్యూలు డి.జి.యస్ కా॥ యన్.సాంబశివరావు, ఎ.జి.యస్‌లు కా॥ జె.యస్.ఆర్.కె. కుమార్ కా॥ ఆర్. నరేంద్రకుమార్ కా॥ ఎ. సుష్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కా॥ యన్.ఆర్. కుమార్‌లు సభలో పాల్గొన్నారు.

మాడ్యూలు డి.జి.యస్. కా॥ యన్. సాంబశివరావు ప్రసంగిస్తూ ప్రస్తుతం బ్యాంక్‌లో పనిచేయడం ఎంతో ఒత్తిడితో కూడుకొన్న దని తెలుపుతూ సిబ్బంది చాలా జాగ్రత్తగా పనిచేయవలసి ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా రోజువారి విధులు నిర్వహణలో ఉద్యోగులు పాటించవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

ఎస్.బి.ఐలో అనుబంధ బ్యాంకుల విలీన ప్రక్రియ మొదలైందని ఈ ప్రక్రియ పూర్తి అయిన తరువాత హైదరాబాదు సర్కిల్‌ని రెండుగా విభజించే అవకాశము ఉందని తెలుపుతూ మన సభ్యులు యూనియన్ ఇచ్చిన డైరెక్షన్స్‌ను అవగాహన చేసుకొని వాటిని అమలు పరచవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు.

తదుపరి సభలో సభ్యులు అడిగిన పలు సందేహాలకు యూనియన్ కార్యవర్గ సభ్యులు సమాధానము ఇచ్చారు.

ఈ సభ నిర్వహణకు పాటుపడిన రీజనల్ సెక్రటరీ కా॥ డి.యన్.ఆర్. కుమార్‌ను, ఆతిథ్యమిచ్చిన చోడవరం యూనిట్ సభ్యులను అభినందిస్తూ సభ ముగిసింది.

## A BAD IDEA

**Instead of resolving NPAs, a bad bank will fuel inefficiency**

There have been some indications recently that the approach of the government as well as the Reserve Bank of India to the problem of stressed assets in public sector banks (PSBs) has altered after Raghuram Rajan's exit as the governor of the RBI. In his remarks following his first monetary policy decision as governor, Urjit Patel, suggested that a more "pragmatic" approach to non-performing assets (NPAs) would be followed, "so that the economy does not feel any lack of credit". Mr Patel's remarks that "dealing with the stressed assets system will require creativity" and that the RBI is working with the government on this issue have also Sparked hopes among banks that the creation of a "bad bank" is once again a possibility. This would be, for several reasons, inadvisable. Mr Patel pointed out that there were four stages of dealing with NPAS: Identification, recording, reporting, and finally resolution, adding the first three were adequately completed. NPAS as a percentage of total advances by Indian banks almost doubled between March 2015 and June 2016, from 4.6 percent to 8.7 percent. It is unclear, however, if all the problematic loans have indeed been declared. Many companies and Corporate groups continue to be heavily indebted, with uncertain cash flows, and are not part of this declaration. It would be unwise to be Overly"pragmatic" in this situation-at moments of crisis only a hardline on transparency will be effective. However, even leaving that aside, the problem of resolution remains. It is here that a "bad bank" is supposed to serve as a process that identifies problem assets, takes them off the books of the existing banks, works out whether they are viable, and then passes them on at a new value. Such "bad banks" have indeed served well in several crises in the past. But, as Mr Rajan emphasised, they might not be workable in the Indian context. The complexity involved in the "bad bank" process is daunting. It would involve the creation of an additional independent financial institution at a time when the governments supposed to be trying to minimise its presence in the economy. Naturally, such a "bad bank" could hardly function as an actual bank- nobody is likely to want to deposit money with it unless it acquires the "bad" assets at a very attractive value. In fact, as in other places, it is meant to essentially work as a financial institution that takes over a series of assets that are considered non-performing, works out which of those can be made viable, disposes of others in the market, and eventually ends up with a relatively clean balance sheet. However, in the Indian context, this would be near impossible to achieve. First of all, valuing the assets properly in the transfer between the existing banks and the "bad bank" would be extremely problematic. Second, the "bad bank" would have no more leverage over bad borrowers than current banks, perhaps less. Third, it would mean that PSBs that made poor lending decisions would not suffer the consequences of those decisions, perpetuating poor discipline. The answer to the NPA crisis is what it always was: To make it clear that PSBs will sink or swim with their decisions, and encourage them to be firm with their borrowers. There are no short-cuts to resolving this crisis.

*Courtesy* : **Business Standard**

### విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| వి. కృష్ణవేణి | ఎ.ఓ.విశాఖపట్నం | 10,001/- |
| ఎ. దుర్గయ్య | ఎల్.బి.నగర్ | 2,500/- |
| బి. ఉదయ్‌సింగ్ | త్రిపురవరం | 2,116/- |
| జి. జగన్నాథరావు | అసిల్‌మిట్ట | 2,016/- |
| ఎ. హేమలత | పోరంకి | 1,516/- |
| ఎ. వీరాంజనేయులు | సిఎసి, విజయవాడ | 1,116/- |
| యస్.కె. బాబ | సిఎసి, విజయవాడ | 1,116/- |
| జి. పార్థసారథి | సిఎసి, విజయవాడ | 1,116/- |
| ఎ. సత్యసాయి | సిఎసి, విజయవాడ | 1,116/- |
| పి.వై.యన్. శర్మ | సిఎసి, విజయవాడ | 1,116/- |
| ఎ. వెంకటేశ్వర్లు | సిఎసి, విజయవాడ | 1,116/- |
| బి. హరిప్రియ | అనంతపూరు | 1,116/- |
| బి. రాము | గూడూరు | 1,116/- |
| యం. భారతి | చాంద్రాయణగుట్ట | 1,116/- |
| హెచ్ పద్మావతిదేవి | ఎ.ఓ.విజయవాడ | 1,116/- |
| యస్. కళ్యాణి | సంజీవరెడ్డినగర్ | 1,116/- |
| యం. హరిప్రసాద్ | వాయల్‌పాడు | 1,116/- |

**యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.**

# SLEEP WELL, EAT WELL AND LIVE WELL : FOLLOW YOUR BODY'S NATURAL CYCLES

The concept of the body's rhythm or cycles goes back almost a thousand years. Like there are cycles in season, the economy, animals and plants, your body too follows the same pattern. The body experiences different levels of alertness and sleepiness through the day and it is these natural cycles that help balance the two. The most commonly known cycles are the three eight-hour cycles:

**4 AM - 12 PM Elimination**
**12 PM - 8 PM Appropriation**
**8 PM - 4 AM Assimilation**

The cycles as defined by Ayurveda are slightly different than the ones mentioned above.

The body's 'master clock' is different from the body's rhythm which is called circadian rhythms. People often confuse the two when in fact they are not the same. Our 'master clock' which is known as suprachiasmatic nuclei (SCN) makes us feel sleepy, alert, happy, sad, angry, hungry and excited while our body's rhythms guide our reaction with the outside world i.e. how lightness and darkness determine when we sleep, when we wake up, go out and come back in.

### Breaking Down the Science

Circadian rhythms refer to the 24-hour cycle in a human being and can be traced to a tiny portion of our brain that links our body's clock to the environment. The word circadian comes from the Latin words 'circa' which means 'around' and 'dies' which means 'days'. Studies show that circadian rhythms do waver during adolescent years. It's probably why teenagers feel compelled to stay up late.

Thousands of people also have a circadian cycle that makes it really hard for them to sleep before midnight. But that's not always abnormal or a reason for worry - it is simply different from the majority. But because the circadian clock is so important in determining the sleep/ wake cycle, the first step would be to carefully examine a person's rhythms."

The circadian rhythm dips and rises at different times of the day, so adults' strongest sleep drive generally occurs between 2:00-4:00 am and in the afternoon between 1:00-3:00 pm, although there is some variation depending on whether you are a 'morning person' or 'evening person'.

### The Importance of the Three 8-Hour Clocks

Circadian rhythms are said to be in line with the earth's rotation and Ayurveda says that when these rhythms go out of sync, diseases and imbalances can develop. What could disrupt these rhythms? While the most important factor for circadian rhythms is the light and dark cycle, modern lifestyles have triggered a whole set of social factors. Let's look at some of these factors in detail:

**1. Waking up at a different time every morning -** The time you sleep and when you wake up could be the root cause of this disturbance. It's also the first thing that exposes circadian rhythms to changing light exposure creating a sudden imbalance.

**2. Jet Lag -** When you fly from one time zone to another, your environment changes. Circadian rhythms can't keep up with this sudden shift and is the reason why you feel jet lagged.

**3. Exposure to artificial lighting -** Staring at your smartphones, tablets or laptop screens for long hours at night restricts production of the sleep inducing hormone melatonin. This disrupts the body's circadian rhythm, leaves you sleepless and can have some serious health implications.

**4. Depression -** It is possible that the disruption of the sleep/wake cycle could be the main cause of alterations of circadian rhythms in body temperature, release of hormones and metabolites related to the sleep time. Approximately, 90% of depressive patients complain about the low quality of their sleep. It is not surprising then that brain regions involved in depression are also implicated in the regulation of the sleep/wake cycle. One possible link for the narrow relationship between sleep disorders and depression is the onset of and anxious state that affects depressive patients when they wake up in the morning.

### Elimination Cycle, 4 AM to 12 Noon

This cycle is probably the most crucial one, especially for those looking at long-term weight-loss. It is that time of the day when blood that carries waste material to the four channels of elimination: bowels, bladder, lungs, and skin. From the time you wake up till noon, put nothing in your stomach except fruits and fruit juices. But breakfast is the most important meal of the day! Then why should we go hungry? Breakfast is the most important meal of the day. It is the meal that will create the foundation for the day to come and if we have a healthy start then is nothing is going to stop you from hitting your target weight.

**What to eat:** Fruits, juices, foods that hydrate you and are easy to digest. As soon as you eat something heavy, the process of cleansing halts, so avoid it. This

will keep your weight in check and leave you feeling all charged up

**Appropriation Cycle, 12 PM - 8 PM**

This eight-hour cycle is when your body is predisposed to burn calories and digest food. It is also the time when you eat most of your meals - lunch and dinner. It is also the time when your metabolism peaks. As long as you eat all complex carbs and proteins within this eight hour window, your body will work efficiently. Eat small portions spread over eight hours so that you are high on energy and don't feel hungry or weak at any point.

**Assimilation Cycle, 8 PM and 4 AM**

The body is now prepared to unwind, relax and prepare for sleep. It is the time when your metabolism drops and your body is absorbing the nutrients from your day's diet. Don't eat processed food and stick to water, green tea or honey lemon water. If you can stay off cooked food during the assimilation and elimination cycles then you will come out feeling much healthier. And it will also help address problems of those who feel that they are suffering from chronic fatigue syndrome.

## BANKS THAT DON'T LEND

A Striking piece of statistics tells us that credit given by the nationalised banks grew by just 1.4 per cent in the first half of 2016. In the same period, the State Bank group saw credit grow by a modest but respectable 9.6 percent, while the credit growth figure for private sector banks was 25.9 percent. Trend numbers show that the growth numbers of the different segments of the banking industry are diverging - the nationalised banks have slowed down progressively from credit growth of about 13 percent in the first half of 2014, while the private sector banks have accelerated from 15 percent two years ago. So what is happening at the nationalised banks, and why have they stopped lending? Are their internal processes frozen, because no one wants to take credit decisions for fear of loans going bad and being personally hounded for mistakes made? Or are they finding it hard to get hold of credit proposals because customers have gone elsewhere? Those running these troubled banks say that it is the last; that if they get credit proposals, they will lend. This may well be a good part of the truth, but it is hard to believe it is the whole truth - not in the context of what has been going on in the past couple of years with the re-categorisation of good and bad loans. Deposit growth rates too have been diverging. The nationalised banks have seen their deposit growth drop to less than four percent, while for private banks it is now over 20 percent. Bank customers - those depositing money and those borrowing it - seem to be shifting to the private banks. This is a trend already seen in other sectors like aviation and telecom, once the private sector offered serious competition. Unlike in those sectors, government-owned entities continue to account for the bulk of banking, but a significant shift from public to private may be under way. There is a parallel development: Much of the recent growth in credit has taken the form of retail lending to consumers, for things like buying cars. Lending to businesses has slowed down across the board. The figures for August show, for instance, that credit to industry contracted by 0.2 percent, compared to a year earlier, while credit to agriculture grew by over 13 percent, and personal loans grew by over 18 percent. It is a safe bet that much of the credit growth recorded by priVate banks is accounted for by personal loans. These trends tie in with GDP numbers for the April-June quarter, which said that the share of investment in fixed capital dropped sharply to 28.3 percent, from more than 31 per cent. This is the lowest level of investment, in relation to GDP, since India embarked on its phase of rapid economic growth in 2004-05, and must make people sit up. One explanation could be that this is because industrial capacity creation had run ahead of slow-growing demand, and that investment will pick up again when capacity utilisation improves; but that is unlikely to be the whole truth. The fact is that the stubborn problems with infrastructure financing (mostly the result of the public-private partnership, or PPP, model having gone badly wrong) have only partially been resolved. The Reserve Bank mentions infrastructure (along with textiles, cement and food processing) as sectors where credit has shrunk. The GDP numbers also showed very slow growth in construction activity. It seems obvious that new ways will have to be found for financing infrastructure investment, reckoned broadly to be about 6 per cent of GDP and likely to be falling because the banks that are still lending have no taste for what has been shown to be risky activity.

*Courtesy :* **Business Standard**

## e-CIRCULARS ISSUED DURING SEPTEMBER - 2016

PERSONAL BANKING ADVANCES EDUCATION LOANS SPECIAL ONE TIME SETTLEMENT (OTS) SCHEME
NBG/PBU/PL-EDUCATION/47/2016 - 17 DATED 1/9/2016

AGRI. BUSINESS: CORPORATE TIE-UP WITH KIRLOSKAR OIL ENGINES LIMITED (KOEL) FINANCING TO FARMERS FOR PURCHASE OF "MEGA T" POWER TILLERS
NBG/ABUAC&IR-AGRIBU/12/2016 - 17 DATED 2/9/2016

STAFF: MISCELLANEOUS: REIMBURSEMENT OF OUT OF POCKET EXPENSES TO EMPLOYEES POSTED AT CENTRES AND BRANCHES HAVING EXTENDED BUSINESS HOURS
CDO/P&HRD-PM/62/2016 - 17 DATED 6/9/2016

STAFF: OFFICERS: RETENTION OF MOBILE HANDSET ON RETIREMENT
CDO/P&HRD-PM/63/2016 - 17 DATED 6/9/2016

STAFF: MISCELLANEOUS: SCHEMES FOR PRESENTATION OF MEMENTO ON RETIREMENT REVISION IN CEILING
CDO/P&HRD-PM/64/2016 - 17 DATED 6/9/2016

STAFF: MISCELLANEOUS: SCHEMES FOR GRANT OF SILVER JUBILEE AWARD TO THE EMPLOYEES: REVISION IN CEILING
CDO/P&HRD-PM/65/2016 - 17 DATED 6/9/2016

STAFF:: AWARD DISCIPLINARY ACTIONS & PROCEDURE THEREOF
CDO/P&HRD-IR/66/2016 - 17 DATED 9/9/2016

PROBATIONARY / TRAINEE OFFICERS CONFIRMATION IN JMGS-I COMMON WRITTEN TEST - EXAMINATION PATTERN
CDO/P&HRD-CM/67/2016 - 17 DATED 14/09/2016

THE PAYMENT OF BONUS (AMENDMENT) ACT, 2015 PAYMENT OF BONUS FOR THE ACCOUNTING YEAR 01.04.2015 TO 31.03.2016
CDO/P&HRD-PM/68/2016 - 17 DATED 16/09/2016

SABBATICAL LEAVE: CLARIFICATION
CDO/P&HRD-PM/69/2016 - 17 DATED 16/09/2016

LIFTING / SUPPLY OF FOREIGN CURRENCY NOTES (FCNS) FROM / TO OUR BRANCHES ACROSS THE COUNTRY ARRANGEMENT WITH THOMAS COOK (INDIA) LTD. (TCIL)
GMUK/GMU/SP-MISC/70/2016 - 17 DATED 21/09/2016

PERSONAL BANKING ADVANCES XPRESS CREDIT LOANS TO TEACHING AND NON-TEACHING STAFF OF SCHOOLS
NBG/PBU/PL-XPRESS/49/2016 - 17 DATED 22/09/2016

PBBU: AUTO LOAN SBI TWO-WHEELER LOAN - MODIFICATIONS
NBG/PBU/AL-2 WHEELER LOANS/10/2016 - 17 DATED 27/09/2016

ALERTNESS AWARD FOR NEAR MISS EVENTS INCLUDING PREVENTION / DETECTION / FOILING OF FRAUDS
NBG/BOD-FMC/41/2016 - 17 DATED 29/09/2016

SME BUSINESS UNIT 'SCHOOL PLUS': DISCONTINUATION OF THE SCHEME
NBG/SMEBU-DISCON/53/2016 - 17 DATED 29/09/2016

REVISION IN INTEREST RATES ON DOMESTIC BULK TERM DEPOSITS (RUPEES ONE CRORE & ABOVE) W.E.F 01.10.2016
CFO/IT-ALM-ALM/4/2016 - 17 DATED 29/09/2016

PERSONAL BANKING: CAR LOANS PRE APPROVED CAR LOAN PRODUCT FOR TDR CUSTOMERS "ASSURED CAR LOAN"
NBG/PBU/AL-CARLOANS/11/2016 - 17 DATED 29/09/2016

COUNTERFEIT CURRENCY REPORTS (CCRS) DEVELOPMENT OF FUNCTIONALITY FOR ONLINE REPORTING OF COUNTERFEIT CURRENCY NOTES DETECTED AT BRANCHES/OFFICES
NBG/BOD-KYC/43/2016 - 17 DATED 30/09/2016

PERSONAL BANKING ADVANCES EDUCATION AND PERSONAL LOANS REVISION IN MCLR RATE AND RATE OF INTEREST W.E.F. 01.10.2016
NBG/PBU/PL-MCLR/50/2016 - 17 DATED 30/09/2016

## FASCINATING FACTS

- There are over 10 trillion living cells in the human body
- The number 1 cause of blindness in the US is diabetes
- Trees do not have life expectancies (most can grown indefinitely)
- Rain water contains vitamin B12
- Over 500 meteorites hit the Earth each year
- Clouds fly higher during the day than the night
- It takes a plastic container over 50,000 years to start decomposing
- Every year over 98% of atoms in your body are replaced
- Your blood is 6 times thicker than water
- Clothes dried outside smell better because of a process called photolysis (sunlight breaks down compounds that cause odor)
- Mercury is the only metal that is liquid at room temperature
- Sound travels 15 times faster through steel than air
- Before 1850 golf balls were made of leather and were stuffed with feathers
- The average person swallows 295 times during a meal
- The most popular snack food is potato chips
- The most popular toothbrush color is blue
- The US produces 19% of the world's trash
- Chocolate manufacturers use 40% of the world's almonds

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.